# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 15-05-2025** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **ఉత్తరప్రదేశ్ లోని జెవార్లో సెమీ కండక్టర్ల తయారీకేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.**
2. **ఎన్నికల హామీల్లో భాగంగా వివిధ సంక్షేమ పథకాల అమలుకు క్యాలెండర్‌ను ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించారు.**
3. **తెలంగాణలో నీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు రాష్ట్ర పప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తెలిపారు.**
4. **ఆంధ్రప్రదేశ్ పాలిసెట్-2025 ప్రవేశ పరీక్ష ఫలితాలను విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు.**
5. **తెలంగాణ కాళేశ్వరంలోని త్రివేణీ సంగమంలో సరస్వతీనదీ పుష్కరాలు ఈరోజు నుంచి ప్రారంభమయ్యాయి.**

==========================

ఉత్తరప్రదేశ్ లోని జెవార్లో సెమీ కండక్టర్ల తయారీకేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన మంత్రి వర్గ సమావేశ నిర్ణయాలను కేంద్ర సమాచార ప్రసార శాఖా మంత్రి అశ్వినీ వైష్ణవ్ పాత్రికేయులకు వెల్లడించారు. సెమీ కండక్టర్ల పరిశ్రమను ప్రోత్సహించే క్రమంలో భారత ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఈ నూతన యూనిట్ ద్వారా దాదాపు 2 వేల మందికి ఉపాధి లభిస్తుందని, అశ్వినీ వైష్ణవ్ వెల్లడిస్తూ....

..వాయిస్ ..28 సెకన్లు

--------------------------

ఎన్నికల హామీల్లో భాగంగా వివిధ సంక్షేమ పథకాల అమలుకు క్యాలెండర్‌ను ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో ముఖ్యమంత్రి అధ్యక్షతన తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో పొలిట్‌బ్యూరో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మొత్తం 12 అంశాలపై చర్చించారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి అచ్చెన్నాయుడు పాత్రికేయులకు వివరించారు. ప్రతి నెలా ఒక సంక్షేమ పథకం అమలు చేసేలా.. 12 నెలలకు క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పారు. జూన్ 12న పాఠశాలలు తెరిచేలోపు 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు.

--------------------------

తెలంగాణలో నీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని జలసౌధలో నీటిపారుదల శాఖలో కొత్తగా నియమితులైన 244 మంది అసిస్టెంట్ ఇంజినీర్లుకు, 199 మంది జూనియర్ టెక్నికల్ అధికారులకు ముఖ్యమంత్రి గత సాయంత్రం నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ప్రాజెక్టులు పూర్తి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అందుకే నీటిపారుదల శాఖలో ఖాళీలను భర్తీ చేస్తున్నామని ముఖ్యమంత్రి పేర్కొంటూ,

వాయిస్ ..35 సెకను

---------------------------

ఆంధ్రప్రదేశ్ పాలిటెక్నిక్ ఉమ్మడి ప్రవేశ పరీక్ష ఏపీ పాలిసెట్-2025 ప్రవేశ పరీక్ష ఫలితాలను విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా విడుదల చేశారు. గత నెల 30న జరిగిన ఈ ప్రవేశ పరీక్షకు 1,39,840 మంది హాజరు కాగా 1,33,358 మంది అర్హత సాధించారని తెలిపారు. బాలుర కంటే బాలికలు మెరుగైన ప్రతిభ కనబరిచారని చెప్పారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో అత్యధికంగా 98.66%, అనంతపురం జిల్లాలో అత్యల్పంగా 93.11% మంది విద్యార్థులు అర్హత సాధించారని చెప్పారు. ప్రవేశాల కౌన్సెలింగ్ తేదీలను త్వరలో ప్రకటించనున్నామని సాంకేతిక విద్యా శాఖ తెలిపింది. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు.

---------------------------

రాష్ట్రంలో శాంతిభద్రతలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తుందని ఆంధ్రప్రదేశ్ హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. కృష్ణా జిల్లా ఉయ్యూరులో కోటి 30 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన పోలీస్ స్టేషన్ కు మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి నిన్న ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మరిన్ని నూతన పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు.

---------------------------

తెలంగాణ కాళేశ్వరంలోని త్రివేణీ సంగమంలో సరస్వతీనదీ పుష్కరాలు ఈరోజు నుంచి ప్రారంభమయ్యాయి. బృహస్పతి మిధున రాశిలో ప్రవేశించడంతో అంతర్వాహిని అయిన సరస్వతీనది పుష్కరాలు ఆరంభమైయ్యాయి. ఈ నెల 26వ తేదీ వరకు 12 రోజులపాటు సరస్వతీనది పుష్కరాలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో జరగనున్నాయి. పుష్కరాలకు ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటుగా మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు తరలి వస్తారు.

కాగా .. ఈ సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దంపతులు కాళేశ్వరంలో . పుష్కర స్నానం ఆచరించి, శ్రీకాళేశ్వర, ముక్తీశ్వర స్వామి వార్లను దర్శించుకుంటారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన 10 అడుగుల సరస్వతిదేవి విగ్రహాన్ని ఆవిష్కరించడంతో పాటు. భక్తుల వసతి కోసం నిర్మించిన 86 గదుల సముదాయాన్ని ప్రారంభిస్తారని అధికారులు తెలిపారు.

---------------------------

అల్లూరి సీతారామరాజు సమాధిని మరింత అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని ఆంధ్రప్రదేశ్

శాసన సభాపతి సి. హెచ్ అయ్యన్న పాత్రుడు అన్నారు. అనకాపల్లి జిల్లాలోని గొలుగొండ మండలం కృష్ణదేవి పేటలో ఉన్న అల్లూరి సీతారామరాజు, గంటందొర సమాధులను పర్యాటక అధికారులతో కలిసిఆయన నిన్న సందర్శించారు. ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి 10లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశామని ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు తెలుపుతూ ,

వాయిస్ .. 30 సెకన్లు

---------------------------

తెలంగాణ వ్యాప్తంగా జూన్ 2 నుంచి భూభారతి సదస్సులు నిర్వహించనున్నామని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల 17 నుంచి 30 వరకు నాలుగు జిల్లాల్లోని నాలుగు మండలాల్లో పైలట్ ప్రాజెక్టు కింద సదస్సులు నిర్వహించామని చెప్పారు. ఈ నెల 30 వరకు 28 జిల్లాల్లోని 28 మండలాల్లో సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు.

---------------------------

ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ, భారత సైనికులకు సంఘీభావం తెలుపుతూ.. భారతీయ జనతా పార్టీ దేశ వ్యాప్తంగా 'తిరంగా యాత్ర' పేరుతో వినూత్న కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ఈ నెల 13వ తేదీన ప్రారంభమైన ఈ యాత్ర 11 రోజులపాటు ఈ నెల 23వ తేదీ వరకు కొనసాగుతుంది. ఇందులో భాగంగా బీజేపీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని ఆపరేషన్ సిందూర్ విజయం గురించి ప్రజలకు తెలియజేస్తున్నారు. ఈ యాత్రపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న తిరంగా యాత్ర చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందని అనంతపురం జిల్లాకి చెందిన యువత తెలియజేస్తూ

వాయిస్ ...30 సెకన్లు

---------------------------

అంతర్జాతీయ కుటుంబ దినోత్సవాన్ని ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నారు. ఆధునిక సమాజంలో కుటుంబాల ప్రాధాన్యత పట్ల ప్రజలకు అవగాహన కలిగించాలన్న ఉద్దేశ్యంతో ప్రతి ఏడాది మే 15వ తేదీన అంతర్జాతీయ కుటుంబ దినోత్సవాన్ని జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితి తీర్మానించింది. సమాచార, ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలకు కుటుంబ వ్యవస్థ పట్ల అవగాహన కలిగించాలన్న ఆశయంతో అంతర్జాతీయ కుటుంబ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

=====================